గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా కాపి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

10209

సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ

Regd. No. H. 92

శ్రీ సాయిబాబా ప్రసన్నః శుభవార్త!

ఆంధ్ర ప్రఖ్యాత జ్యోతిష్కులు

12-6-66 వరకు హైదరాబాద్‌లో వుందురు. తదుపరి విమానంలో ఢిల్లీ వెళ్ళెదరు. హోటల్ బృందావనము రూమ్ నంబరు 42, టెలిఫోన్ 44581.

వీరు ఆత్మశక్తి లేక ముఖంచూచి ఆద్భుతముగా భోవిష్యం చెప్పగలరు. హస్తము, జాతకము, వాయుకు చూచి చెప్పుటలో పేరుగాంచియున్నారు. వీరి ప్రత్యేకత దుష్టగ్రహ సర్పదోషములకు శాంతిచేయుటలో అరితేరిన నిపుణులు. వీరి ఆత్మశక్తి లేక తనచేతి నుంచి దైవప్రసాదం విభూది ఇవ్వటంలో సందేహం లేదు.

నంపుటి 19 సంచిక: 141 ** హైదరాబాదు శనివారం 11-6-1966 ** 4 పేజీలు 7 పైసలు

సహకార విక్రయశాలలద్వారా నిత్యావసర వస్తువులఅమ్మకం

రూపాయివిలువపతనంతో ధరలు పెరుగకుండా ముందుజాగ్రత్తలు



వరంగల్ జిల్లా పాకాలలో జూన్ 8 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జిలా అదిమవాసుల సమ్మేళనంలో ప్రసంగించారు.

రాష్ట్రాల ప్రణాళికా వ్యయంలో విదేశీ ద్రవ్యం హెచ్చుదల: మొత్తం కేంద్రంచే చెల్లింపు

శ్రీ సి. సుబ్రహ్మణ్యం వెల్లడి

హైదరాబాదు, జూన్ 10

రూపాయి విలువతగ్గింపువల్ల ధరలు పెరిగి నిత్యావసరవస్తువుల రంగంలో ప్రజలు ఇబ్బందిపడకుండా తీసుకోవలసిన తగుజాగ్రత్తల్ని గురించి, రాష్ట్రంలో ధరలు పెరిగే రంగంలో ఏ మోతాదు పెరుగుతాయో తెలుసుకొని అహెచ్చుదల మేరకు కేంద్రం ఆమొత్తాన్ని రాష్ట్రాలకు చెల్లించే విషయాన్ని గురించి కేంద్ర ఆహారవ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాష్ట్రముఖ్యమంత్రి, ఆహార అర్థి శాఖలమంత్రులు ఇతర అధికారులతో మంతనాలు జరిపారు.

రూపాయి విలువతగ్గింపువల్ల దేశీయోత్పత్తుల ధరలు ఏమి పెరుగనవసరములేదనీ రూపాయి విలువతగ్గింపు పరిణామంగా ధరలు పరంగంలో ఎంతంత పెరుగుతాయో తెలుసుకోడానికి తాను వచ్చానని శ్రీ సుబ్రహ్మణ్యం తమధ్యాహ్నము విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

స్థిరాదాయంగల వర్గాలవారికి-అంటే నెలసరివేతనాలవారికి-తోడు పద్ధతిని వినియోగదారుల సహకార దుకాణాలద్వారాను, ప్రభుత్వశాఖలు నిర్వహించే వినియోగ దారుల దుకాణాలద్వారాను అత్యవసర సామగ్రులు టాయిలెట్ సామగ్రులు కంట్రోలు ధరలకే ప్రభుత్వం ఇప్పించగలదని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. వాల్తేరు విశాఖపట్నం జిల్లాలో ఈసహకారరక్షక యాలలమనిపన్నింటాలని తలపెట్టారు వందవరకూ టోకుదుకాణాలు, 45 వరకూ సహకార స్టోర్స్‌లు పెట్టాలని అనుకున్నారు ఇప్పుడు రూపాయి విలువ తగ్గింపు పరిస్థితిదృష్ట్యా వాటిని మరోయేడాదితోపుగానే దేశములో ఏర్పాటుచేయబోతున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆ తనకు సరఫరా అయ్యే సామగ్రులు, ఇతర సామగ్రికై ఆర్డర్లు అందజేయవలసిందిగా తానుకోరానని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం విలేఖరుల గోష్ఠిలో చెప్పారు దేశంలో సహకార స్టోర్సుల నిర్వహణకు సుశిక్షితులయినవారు తక్కువగా ఉన్నారనీ కాబట్టి పూనా నగరంలో సహకార స్టోర్సుల మేనేజర్లుగాను, ఇతరసిబ్బందిగాను పనిచేయడానికి విలుగా వ్యక్తులకు శిక్షణ గరపబడుతున్నదనీ ఇటువంటి శిక్షణ కేంద్రాలనే వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయదలచినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

వివిధ ప్రాంతాల్లో నిర్వహణలో రూపాయి విలువ తగ్గింపువల్ల పెరిగే విదేశీ ద్రవ్యం మొత్తాన్ని కేంద్రము రాష్ట్రాలకు ఇస్తుందని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. రూపాయి విలువ తగ్గింపువల్ల ముఖ్యముగా దేశీయోత్పత్తుల రంగం పుంజుకోవలసి కాబట్టి ఆ రంగాన్ని అధికోత్పత్తి అవసరమైన వాతావరణాన్ని దేశంలో కల్పించాలని కేంద్ర మంత్రి కోరారు

మనదేశంలో వ్యవసాయోత్పత్తులు ప్రతిష్ఠంభనకు గురిఅయ్యాయి. పారిశ్రామికోత్పత్తులు పెట్టుబడులకు తగినట్లుగాలేవు. కాబట్టి వ్యవసాయానికి పరిశ్రమలకుకూడా అధికోత్పత్తికి అవసరమైనవస్తుసామగ్రులు, పదార్థాలు ప్రాధాన్యం ఇచ్చి తెప్పించడం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

నగరానికి శ్రీ మురార్జీ ఆగమనం

కొదినాలు పరిపాలనాసంస్కరణల సంఘం సమావేశాలు

హైదరాబాద్, జూన్ 10

కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడు శ్రీ మురార్జీ దేశాయి మయిసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదం వల్ల ఇరవై ఎన్నళ్ల లోపుగా పరిష్కారం అవుతుందని తాను తలపోయడము లేదన్నారు.

దానికై విలేఖరులు మైసూరు-మహారాష్ట్ర వివాదమే ప్రస్తావిస్తున్నారు గాని ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలు మైసూరుకు కేంద్రాలు ఉన్నాయన్న క్లెయిమును గురించి కాంగ్రెసు కార్యవర్గం ఎందుకు పరిశీలన చేయలేదని ప్రశ్నించారు అనలుఅటువంటి క్లెయింలు ఉన్నట్లు తనకు తెలియదని శ్రీ మురార్జీ తెలిపారు

ఉపలేఖరుల గోష్ఠిలో మైసూరు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య కూడా పాల్గొనగా మైసూరు రాష్ట్రాన్ని పడగొట్టి, విధిపాలు ధ్వంసము చేసి, ఇప్పుడిక తగులబెడితే తప్ప ఏ విషయాన్నీ ఒక సమస్యగా కేంద్రం గ్రహించజాలదని ఆయన వ్యాఖ్యానించారు ఆంధ్ర, మద్రాసు ప్రాంతాలపై మైసూరు క్లెయిములు ఉన్నాయనీ ఉద్ధరణే వలో మైసూరు ప్రజలు తాము మైసూరులో చేరదలుస్తున్నట్లు మెమోరాండము అందజేశారనీ శ్రీ హనుమంతయ్య అన్నారు

రాష్ట్ర వధకాలకై విదేశీ ద్రవ్యావసరం

ఈ యేడు 13 కోట్లు కావలసి ఉండగా రూపాయి విలువ తగ్గింపువల్ల 40 శాతం పెరిగే సూచన

హైదరాబాదు, జూన్ 10

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశిష్టమైన వర్తమాన సంవత్సరపు ప్రణాళికా వ్యయంలో 12 కోట్ల రూపాయల మేరకు విదేశీ మారక ద్రవ్యావసరము ఉన్నట్లు నేడు అధికారుల ద్వారా తెలిసింది-ఇప్పుడు రూపాయి విలువ తగ్గింపబడినందున ఈ మారక ద్రవ్యము అవసరం మరో 40 శాతం పెరగగలదని తెలుపబడుతున్నది.

విదేశీ ద్రవ్యం వినియోగమయ్యే రాష్ట్రవధకాలు ఇవి:

విద్యుత్ కాలు 7.99 కోట్లు (శ్రీశైలం ప్రాజెక్టు 1.62 కోట్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు 68 లక్షలు, మిగతా ప్రాజెక్టులు 50 లక్షలు.

సుకర్నో - భుట్టో రహస్యమంతనాలు

చైనా-ఇండియాలతట్ల ఉభయ దేశాల విధానాలూనమూనము ఉన్నట్లు సుకర్నో వెల్లడి

జకార్తా, జూన్ 10

ఇండోనేషియా అధ్యక్షుడు డా. అహ్మద్ సుకర్నో, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ఫికర్ భుట్టోలు ఈనేల 30 నిమిషాలపాటు అతి రహస్యముగా ఏకాంత చర్చలు సాగించారు. భుట్టో ప్రతిపక్షనేత సభ్యులూ ఇండోనేషియా విదేశాంగ మంత్రి అదంమాలిక్‌లు ఈచర్చలు జరుగుతున్నంత సేపూ పక్క గదిలో వేచి ఉన్నారు.

చర్చల అనంతరము ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో విలేఖరులతో మాట్లాడుతూ ఇండోనేషియా, పాకిస్తాన్ విధానాలు సమానముగా పడుతున్నాయన్నారు. దీనికి ఉదాహరణగా వియత్నాం విషయం వరకు తీసుకుంటే విలేఖరులు దోరగా డా. సుకర్నో చైనా పట్ల, భారత దేశముపట్ల పాకిస్తాన్ విధానాలను ఉదాహరణగా పేర్కొన్నాడు.

అయూబ్‌ఖాన్ నుండి భుట్టో ఒక అభ్యర్థనము తెచ్చాడట: ఇండోనేషియా అధిపతిని పాకిస్తాన్ పర్యటనకు అయూబ్ ఖాన్ ఆహ్వానించాడట. దేశపరిస్థితులు అనుకూలముగా ఉన్నప్పుడు తాను పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళుతానని సుకర్నో అన్నాడు.

ప్రెసిడెంట్ సుకర్నో విలేఖరులతో మాట్లాడుతున్నంతసేపూ విదేశాంగ మంత్రి అదంమాలిక్ చాలా కొద్ద దృష్టులతో చూస్తూ ఉండిపోయాడు-విలేఖరులు మాలిక్‌ను ప్రశ్నించినా జవాబులు ఇవ్వకుండా దాటవేశాడు. భుట్టో కేవలం ఉభయదేశాలమధ్య స్నేహ సంబంధాలను గట్టి పరుచుకోడానికి ఉద్దేశించిన సమ్మేళనాన్ని పర్యటనకోసమని మాలిక్ అన్నాడు నిన్న జకార్తాచేరిన భుట్టో చైనాపట్ల ఇండోనేషియాలో ప్రతికూల పరిస్థితులేర్పడిన విషయంపై సుకర్నోతో చర్చించాడా అన్న ప్రశ్నకు మాలిక్ లేదన్నాడు. విదేశాంగ వ్యవహారాలలో ఇండోనేషియా పాకిస్తాన్‌లకు సరిదృష్టిభేదం ఉండచ్చుగాని అంతరంగిక వ్యవహారాలలో కాదని అదంమాలిక్ తెలిపాడు.

ఇండోనేషియా ఆర్థిక సహకార మంత్రి తోగ్ అబ్దుల్లా సుల్తాన్‌తో కూడా భుట్టో మాట్లాడాడు.

సోమవారంనాడు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశం

ఆంధ్ర శాసనమండలికి అభ్యర్థుల జాబితాను, మూడవ రాష్ట్రానికి నాయకుల్ని నిర్ణయించేందుకు

న్యూఢిల్లీ, జూన్ 10

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సోమవారంనాడు ఇక్కడ సమావేశమౌతున్నది ఏర్పడనున్న పంజాబీ సుబా, హరియానా రాష్ట్రాలశాసన సభానాయకులను కూడా ఈసమావేశములో నిర్ధారించడం జరుగుతుందని తుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి శాసన సభా నియోజకవర్గంనుండి పోటీచేసే 7 గురు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించడానికి ఈసారి పార్లమెంటరీ బోర్డు సమావేశం ఏర్పాటైంది.

నేడు కేంద్రహోంమంత్రి శ్రీనందా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు నుకలిసి చర్చలు జరిపారు

మిజోజిల్లాలో ప్రభుత్వ అనుకూలుర కాల్పివేత

ఐయిజల్, జూన్ 10

మిజో జిల్లాలోని చంఫాల్ సమీపములో మిజో నేషనల్ ఫ్రంటుకు చెందిన సాయుధ దుండగులు ఇద్దరు ప్రభుత్వ అనుకూల వాగాలను కాల్చి చంపారు.

తియంగనంవద్ద విరిశవాలు మరకావలా పైనికులకు కనుపించాయి-దుండగుల కొంపకు తెలిశారు కాని వారు కనుపించలేదు.

చనిపోయిన వారిద్దరూ ఒక గ్రామ పెద్దలు, ప్రభుత్వానుకూలురు.

తూర్పుపాకిస్తానులో ప్రాంతీయ స్వపరిపాలనా ఉద్యమ వ్యాప్తి

కలకత్తా, జూన్ 1

మొన్న తూర్పుబెంగాల్‌లో జరిగిన బంద్ ఉద్యమం నిన్న పలు ప్రాంతాలకు ప్రాంతాలకు తెలియ వచ్చింది.

ఖుల్నాజిల్లాలోని దౌలత్‌పూర్‌లో విద్యార్థులు జరిపిన ప్రదర్శనము మీద పోలీసులు తుపాకులు కాల్చారు. కాని జరిగిన ప్రాణనష్టం తెలియలేదు

మంగళవారమువాడు దక్షా, బారాయణగంజ్, చిట్టగాంగ్‌లలో జరిగిన పోలీసు కాల్పులలో 15 మంది చనిపోయారు, సుమారు వందమంది గాయపడ్డారు

చిట్టగాంగ్‌లో ప్రదర్శకులు పోలీసులతో ఘర్షణ పడ్డారు.

ఆవుకు జరిగిన సంఘర్షణలో పలువురు పోలీసులు గాయపడ్డారు. పోలీసులపద్దనున్న రైఫిళ్ళను ప్రదర్శకులు లాక్కొన్నారు

ఈ సంఘర్షణ రేవు సమీపములో జరిగింది ప్రదర్శకులు ఒక గిడ్డంగిలో ప్రవేశించి పరుకులను చిందర వందర చేశారు.

వెంటనే ప్రభుత్వము పైన్యాన్ని పిలిపించింది.

జస్సూర్, ఖుల్నాలకుకూడా ప్రభుత్వము పైనికులను పంపుతున్నట్లు పారిపోయి వస్తున్న కాందిశీకులు తెలిపారు.

రావల్పిండిలో ప్రతిపక్ష పార్టీలు సమావేశము జరిపి, ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌లో అమలు జరుపుతున్న హింసాకాండను ఖండించాయి.

....

"లూప్" వాడకం ఎవరికీ ప్రమాదం చేయలేదు

డా. జామ విస్వ హస్తం

న్యూఢిల్లీ, జూన్ 10

ప్రస్తుతం భారతదేశంలో దాదాపు 10 లక్షల "లూప్"లు వాడకములో

ఇండోనేషియాలో భుట్టో

వీరి పర్యటనను ఆసక్తితో దౌత్యవర్గాలు గమనిస్తున్నట్లు తెలివిడి

న్యూఢిల్లీ, జూన్ 10

ఇండోనేషియాలో అధికార పర్యటన జరుపుటకు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో వెళ్ళారు. ఈదేశంలో వీరి చర్యలను ఢిల్లీలో దౌత్యవర్గాలు జాగ్రత్తగా గమనిస్తున్నాయి

పాకిస్తాన్‌కూ, పీకింగ్‌కు వ్యతిరేకమైన పరిణామాలు జరుగుతుండగా ఇండోనేషియా వెళ్ళటం మరింత ఆసక్తికాయకంగావుంది భుట్టోయాత్ర.

ఇండోనేషియా స్వతంత్రంగా ఆహ్వానాన్ని పంపలేదన, పాకిస్తాని ప్రభుత్వమే తమ మంత్రిని ఆహ్వానించగోరినదని తెలియవస్తున్నది.

పీకింగ్ మిత్రులు పనుపున భుట్టో వెళ్ళుతున్నారా లేక అగ్నేయఆసియా పాతమిత్రి అందంనుండి తాము వేరు పడకుండా ఉండాలన్న కాంక్షయముతో వెళ్ళుతున్నారో తెలియలేదు.

....

పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన

విశ్వజనరిగేవరకూ అవసరమని శ్రీ నందా కు సూచన

న్యూఢిల్లీ, జూన్ 10

పంజాబీ సుబా, హరియానా రాష్ట్రాలు రెండూ ఏర్పడేవరకూ ప్రస్తుత పంజాబ్ రాష్ట్రములో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాల్సిందిగా నేడు హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాకు సూచించబడినట్లు తెలిసింది నేడు పంజాబ్ నుండి విడివిడిగా కొన్ని ప్రతినిధివర్గాలాయనను కలిశాయి.

హరియానా రాష్ట్రానికి అన్యాయం జరిగేట్లు కొన్ని అస్త్రులను ఈలోగా పంజాబీ ప్రాంతములోకి తరలించేందుకు ప్రస్తుత పంజాబ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు హరియానా ప్రాంత ప్రతినిధివర్గం ఆరోపించింది.

....

ట్రాంబే ఎరువుల కర్మాగారం వ్యయం 8 కోట్లు హెచ్చుదల

రూపాయి విలువ తగ్గింపు పరిణామం

బొంబాయి, జూన్ 10

భారత ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ట్రాంబే యూనిట్‌ఖర్చు ఇప్పుడు రూపాయి విలువ తగ్గింపువల్ల 8 కోట్లు హెచ్చుతుందని ట్రాంబే యూనిట్ జనరల్ మేనేజర్ డా. ఎస్. కె. ముఖర్జీ ప్రకటించారు.

8 కోట్ల అదనపు వ్యయాన్ని భరించగలిగేటంత ఉత్పత్తి, మార్కెటింగులు ట్రాంబే ఎరువుల కర్మాగారం ద్వారా సాధ్యపడక పోవచ్చునని కూడా డా. ముఖర్జీ అభిప్రాయపడ్డారు.

ఇంకా ఆంధ్ర భూభాగం పై మైసూరు క్లెయిం?

బెంగ్లూరు, జూన్ 10

ఆంధ్రప్రదేశ్‌లోని ఇంకా కొన్ని ప్రాంతాలు తమ రాష్ట్రములో చేరాలని మైసూరు ప్రభుత్వం క్లెయిం చేస్తున్నది-

అలాగే మద్రాసు రాష్ట్రములో కూడా కొంతభాగం మయిసూరు రాష్ట్రానికి చెందాల్సి ఉన్నట్లు కూడా తెలుపబడుతున్నది. ఇక మైసూరు మహారాష్ట్రాల మధ్యగల సరిహద్దువివాదం ఎం. ఇ. సి. సిద్ధాయికి ఆంధ్రాకు హైకోర్టుండు స్థాయికి వెళ్ళిన విషయం పాఠకులకు తెలిసినదే

నేడు బెంగ్లూరులో జరిగిన విలేఖరులగోష్ఠిలో కేంద్ర పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడు శ్రీ మురార్జీ దేశాయి మయిసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదం వచ్చే ఇరవై ఎన్నళ్ల లోపుగా పరిష్కారం అవుతుందని తాను తలపోయడము లేదన్నారు.

దానికై విలేఖరులు మైసూరు-మహారాష్ట్ర వివాదమే ప్రస్తావిస్తున్నారు గాని ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలు మైసూరుకు చెందాల్సి ఉన్నాయన్న క్లెయిమును గురించి కాంగ్రెసు కార్యవర్గం ఎందుకు పరిశీలన చేయలేదని ప్రశ్నించారు అనలుఅటువంటి క్లెయింలు ఉన్నట్లు తనకు తెలియదని శ్రీ మురార్జీ తెలిపారు

ఉపలేఖరుల గోష్ఠిలో మైసూరు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య కూడా పాల్గొనగా మైసూరు రాష్ట్రాన్ని పడగొట్టి, విధిపాలు ధ్వంసము చేసి, ఇప్పుడిక తగులబెడితే తప్ప ఏ విషయాన్నీ ఒక సమస్యగా కేంద్రం గ్రహించజాలదని ఆయన వ్యాఖ్యానించారు ఆంధ్ర, మద్రాసు ప్రాంతాలపై మైసూరు క్లెయిములు ఉన్నాయనీ ఉద్ధరణే వలో మైసూరు ప్రజలు తాము మైసూరులో చేరదలుస్తున్నట్లు మెమోరాండము అందజేశారనీ శ్రీ హనుమంతయ్య అన్నారు

....

రాష్ట్ర వధకాలకై విదేశీ ద్రవ్యావసరం

ఈ యేడు 13 కోట్లు కావలసి ఉండగా రూపాయి విలువ తగ్గింపువల్ల 40 శాతం పెరిగే సూచన

హైదరాబాదు, జూన్ 10

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశిష్టమైన వర్తమాన సంవత్సరపు ప్రణాళికా వ్యయంలో 12 కోట్ల రూపాయల మేరకు విదేశీ మారక ద్రవ్యావసరము ఉన్నట్లు నేడు అధికారుల ద్వారా తెలిసింది-ఇప్పుడు రూపాయి విలువ తగ్గింపబడినందున ఈ మారక ద్రవ్యము అవసరం మరో 40 శాతం పెరగగలదని తెలుపబడుతున్నది.

విదేశీ ద్రవ్యం వినియోగమయ్యే రాష్ట్రవధకాలు ఇవి:

విద్యుత్ కాలు 7.99 కోట్లు (శ్రీశైలం ప్రాజెక్టు 1.62 కోట్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు 68 లక్షలు, మిగతా ప్రాజెక్టులు 50 లక్షలు.

....

హైదరాబాదు నిజాం కళాశాలకు అమెరికన్ అధికారి ప్రశంస

హైదరాబాద్, జూన్ 10

న్యూఢిల్లీలోని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు. ఎస్. ఏ. ఐ. డి.) ప్రజారోగ్య విభాగం ప్రధానాధికారి రాబర్టు ఆర్. హారిస్, హైదరాబాద్ నిజాం కళాశాలలో ఆరేళ్ళపాటు ఫలప్రదంగా జరిగిన భారతఅమెరికన్ సహకారం చిహ్నంగా నేడు ఒక ఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ కళాశాలలో ఆరేళ్ళ భారత-అమెరికన్ సహకారం విజయవంతంగా ముగిసిన ఈ సందర్భములో ఒక ప్రక్క సంతోషం మరొక ప్రక్క బాధ కలుగుతున్నదని చెప్పక తప్పదు, అన్నారు శ్రీ హారిస్ ఆయన ఇట్లా అన్నారు: "ఈ ఉత్తమ సంస్థలో మా సహకారం పూర్తియినందుకు విచారిస్తున్నాము. బాధతో విడ్కోలు చెప్పవలసివస్తున్నది. మరొక వైపున ఇక్కడ సమర్థులయిన భారతీయ అధ్యాపకులుసొంత కాళ్ళపై

(వార్తల్ పేజీ చూడుడు)

నేడు విలేఖరులకు చెప్పారు డా. ముఖర్జీ అదనపు ప్రశ్నకు ట్రాంబే యూనిట్ జనరల్ మేనేజర్ పదవి స్వీకరించారు.

8 కోట్ల అదనపు వ్యయాన్ని భరించగలిగేటంత ఉత్పత్తి, మార్కెటింగులు ట్రాంబే ఎరువుల కర్మాగారం ద్వారా సాధ్యపడక పోవచ్చునని కూడా డా. ముఖర్జీ అభిప్రాయపడ్డారు.

14వ సంవత్సరం వారం
న్యూయార్క్ లో జరిగిన సర్టిఫికెట్ పొందిన చిత్రం
ఇంటర్నేషనల్:
* గైడ్ *
(న్యూయార్క్‌లో ప్రదర్శన జరిగి కలర్ ప్రింట్లు తయారు చేయబడినవి)

నా: దేవానంద్, వహీదా రెహమాన్, కిశోర్ సాహు, శీలా విట్నీస్, అన్వర్ హుసేన్, ఉల్లాస్.
ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 2.45, 6.00, 9.30
మోహన్ హిందీ లిబర్టీ బోరంగాబాద్ నాందేడ్
శ్రీ జాలాతి విశ్వేశ్వర్ రిలీజ్

8వ సంయుక్త వారం
కుటుంబంలోని అందరూ చూచి ఆనందించవలసిన చిత్రం.
ప్రసాద్ ప్రొడక్షన్స్ (మద్రాస్) సమర్పించు
దాదిమా
(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత దర్శకులు:
యల్. వి. ప్రసాద్
సంగీతం: రోషన్
నా: అశోక్‌కుమార్, బీనారాయ్, దిలీప్ రాజ్, దుర్గాఖోటె, రెహమాన్, శశికళ, ముంతాజ్, మహమూద్.
రాయల్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 9.00, 6.15, 9.30
మరియు సాదియా-బారంగాబాద్

14వ సంయుక్త వారం
శ్రీ ప్రొడక్షన్స్:
దిల్ దియా దర్ద్ లియా
(ఈస్ట్‌మన్ కలర్)

నా: దిలీప్‌కుమార్, వహీదారెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యామ్, సజ్జన్, జానీవాకర్.
దర్శకుడు: సంగీతం:
ఎస్. ఆర్. కాంత్ జోషీ
నౌరంగ్ - హైదరాబాద్
ఆటలు: 2.45, 6.00, 9.30
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 2.30, 6.00, 9.30
మరియు వాణి శారదా
నల్గొండ నాందేడ్
విజయ గణేశ్

శుభప్రదమైన పరాభవ సం॥
జ్యేష్ఠ కృష్ణ అష్టమి
రా॥11-36వూర్వాభాద్ర రా 12-21
ఉత్తర 6-21 వరకు
(కాలిబాహుళకము: 21-3-1966)
11-6-1966 శనివారము

గోల్కొండపత్రిక

హైదరాబాద్ జూన్ 11 శనివారం

ఎగుమతుల పెంపకం

పొగత ప్రభుత్వం రూపాయి విదేశీ మారకం విలువను తగ్గించుతూ ప్రకటన చేసినదే తడవు, దేశవ్యాపితంగా ధరలు పెరిగాయి. రాజధానుకూ పొందు స్టెర్లింగుకూ బ్లాక్ మార్కెట్ ధర, అధికార మారకం రేటుకు రెండు మూడు రెట్లు పెరిగింది. బంగారం బాదాపు రెండు రెట్ల ధరకు డొంగమార్కెట్టులో అమ్ముడుపోతోంది. ప్రభుత్వ దుందుడుకు చర్యను పలువురు ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్తలు ఖండించారు. ప్రణాళికా సంఘ సభ్యులలో కొందరు దీనిని వ్యతిరేకిస్తున్నారు. పలువురు పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వ చర్యను విమర్శించకపోయినా, అది ఎంతవరకు సత్ఫలితాలను నివ్వగలదన్న అంశంపై పలుసందేహాలను వెలిబుచ్చారు.

ఈ పరిస్థితులలో కలకత్తా బొంబాయి నగరాలలోని పరిశ్రమల యజమానులకూ, వ్యాపారులకూ ప్రభుత్వ చర్యలను వివరించుటకు ఇద్దరు మంత్రులను పంపారు.

భారత వైశ్యుల మంత్రి నిన్న రేడియోలో ప్రసంగిస్తూ, రూపాయి విదేశీమారకం విలువ తగ్గింపు, దిగుమతుల అవసరాలు, ఎగుమతి పెంపుదల అవసరాలను సక్రమంగా వినియోగించుకుని, రామన్న పదేండ్లలో దేశపు ఎగుమతులను కనీసం మూడురెట్లు రూ. 2,400 కోట్లకు పెంచుటకు కృషి చేయాలని సూచించారు.

మనం విదేశీ వ్యాపారంలో పొందుతున్న నష్టం వానాటికి పెరుగుతున్నందున, ఈ నష్టాన్ని పూడ్చుకొనుటకు ప్రయత్నించటం అవసరమే. శ్రీ పాటిల్ సూచించినట్లు పెద్ద యెత్తున ఎగుమతులకు సహాయపడిన వానాడే రూపాయిమారకం విలువ తగ్గింపు కొంతకైవార పలించవచ్చు.

నేటి తక్షణ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులనూ, రూపాయి మారకం విలువ తగ్గింపువల్ల వర్ధిల్లవలసిన పరిణామాలనూ గమనిస్తే, ఇది తొందరపడి చేపట్టవలసినదేనని బోధపడుతుంది.

1950-51 వ సంవత్సరంలో మన దేశం 643.8 కోట్ల రూపాయల సరుకులను ఎగుమతి చేసింది. తరువాత మనం ప్రణాళికలు అమలు జరిగాయి ఉత్పత్తి పెంపుదలకు అన్నిరంగాలలోనూ తీవ్ర కృషి జరిగింది. ఎగుమతుల ప్రోత్సాహానికి ప్రభుత్వం కలు పథకాలను ప్రవేశపెట్టింది. అయినప్పటికీ 1964-65 వ సంవత్సరానికిది మన ఎగుమతులు 868.70 కోట్ల రూపాయలకు పెరిగాయి. దీనిని బట్టి గత పది సంవత్సరాల కాలంలోనూ, తగిన ప్రయత్నాలు చేసినా, మన ఎగుమతులు ముప్పై శాతం మాత్రమే పెరిగినట్లు కనబడుతున్నాయి.

ఇంతేకాదు, విదేశీ వ్యాపారంలో మనకు వచ్చినష్టం విపరీతంగా పెరిగింది. 1950-51 వ సంవత్సరంలో 3. కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. ప్రతిహేనేండ్ల తర్వాత, 1964-65 కు అది 4 కోట్ల రూపాయలకు పెరిగి 81

ఇంతవరకూ ఎగుమతి ప్రోత్సాహానికి అమలు జరుగుతున్న పథకాలలో అధికభాగం రద్దయినవాయి. కొన్ని సరుకుల ఎగుమతిమీద ఎగుమతి సుంకం విధించబడింది. ఇది ఎగుమతుల ప్రోత్సాహానికి ఎంత వరకు తోడ్పడుతుందో వేచిచూడవలసి వుంటుంది.

మనం ప్రస్తుతం ఎగుమతి చేస్తున్న సరుకులలో కేవలం మూడు రెట్లకు పెంచగలమో బోధపడదు

మన వ్యవసాయోత్పత్తి పూర్తిగా స్థంభించిపోయింది. 1964-65 సంవత్సరంలో మన ఎగుమతులు 838.70 కోట్ల రూపాయలయితే, అందులో వ్యవసాయోత్పత్తులు 326.25 కోట్ల రూపాయలమేరకున్నాయి. ఇవి మొత్తం ఎగుమతులలో 39 శాతం!

మనం ఎంత కృషిచేసినా వ్యవసాయోత్పత్తులను పదేండ్లలో కనీసం రెట్టింపు కూడా చేయలేమని గత అనుభవం చాటిచెబుతున్నది

ఇక పారిశ్రామికోత్పత్తుల విషయమూ అంత ఆశాజనకముగా లేదు. రూపాయిమారకం రేటుతగ్గింపువల్ల, విదేశాలనుండి వచ్చే యంత్రాలూ, యంత్రభాగాలూ, పారిశ్రామిక మరి సరుకులు అధరలు పెరుగుతున్నాయి. అమెరికా నుండి ఎగుమతయ్యే సరుకుల ధరలు నగానికైగా పెరుగుతాయి. విదేశాలనుండి దిగుమతైన యంత్రాలమీద తయారయ్యే సరుకుల ధరలు యాభై శాతం పెరుగుతాయని పారిశ్రామిక వేత్తలు అంచనా వేస్తున్నట్లు పి. టి. ఐ. వార్తాసంస్థ ఒక వార్తను ప్రసారం చేసింది.

అందుచేత, మన పారిశ్రామికోత్పత్తుల ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీచేయగల స్థితిలో వుంటాయా అని అనుమానించవలసి వస్తున్నది.

పోటీ చేయగల స్థితి ఎలా వున్నా, ఎగుమతులను మూడు రెట్లు పెంచుటకు తగినంతగా పారిశ్రామికోత్పత్తులనుకూడా పెంచగల సూచనలు కనపడటం లేదు.

అందుచేత శ్రీ పాటిల్ సూచన ఆచరణ సాధ్యంకాదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఎగుమతులను పెద్దయెత్తున పెంచలేక పోవటానికి తోడు, కనీసం ఎగుమతి చేయగల సరుకుల ధరలు 3 నుండి యాభై శాతం వరకూ పెరుగుతాయన్న విషయాన్ని మరువకూడదు. ఈమేరకు జరిగితే విదేశాలలో!

కనుక రూపాయి మారకం విలువతగ్గింపు వల్ల ఎగుమతులు పెరిగినంతగా పెరుగుటకు తోడ్పడకపోగా, విదేశాలవారు మన సరుకులను కొనడానికి మాత్రం చక్కగా వినియోగపడుతుంది.

జూన్ 1-, 20లలో తిరుపతిలో
కరువు నివారణ చర్చలు
హైదరాబాద్, జూన్ 10

దక్షిణ రాష్ట్రాలలో కరువు విషయం శాశ్వత పరిష్కార మార్గాలను చర్చించడానికి ఈనెల 19, 20న తిరుపతిలో దక్షిణ రాష్ట్రాల సి.డి.సి. అధ్యక్షులు ముఖ్యమంత్రులు సమావేశము అవుతున్నారని ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ సి. జాలారెడ్డి పత్రికలకు తెలిపారు.

వియత్‌నామ్ శాంతి
సవ్యాలోచనలకు ముందు అక్కడపోరాటంఆగిపోవాలి
అమెరికా విదేశాంగశాఖ స్పష్టీకరణ

వాషింగ్టన్, జూన్ 10

వియత్నామ్‌లో శాంతివిషయమై యెటువంటి సమాలోచనలు జరగటానికయినా ముందు అక్కడ పోరాటాన్ని నిలిపివేయాలి, అని అమెరికా విదేశాంగ శాఖ స్పష్టీకరించింది.

బ్యాంకాక్ నగరంలో అమెరికా పర్యటిస్తున్న అండర్ గోల్డుబర్గు ఆదివారం వాడు కేడలిక్ యూనివర్సిటీలోనిచిన ప్రసంగం గురించి వ్యాఖ్యానిస్తూ విదేశాంగశాఖ ప్రతినిధి రాబర్టు మెగ్లాస్టీ ఈ విషయం స్పష్టపరిచారు.

వియత్నామ్‌లో "సత్యయుద్ధాన్ని కలాల పోరాన్ని కొనసాగించాలి" అనీ, అగ్నేయాసియా గురించిన 1954, 1962 జాతీయ సంధి ఒప్పందాలను పునరుద్ధరించటానికి మళ్ళా జెనీవా సమావేశం జరగదగునని శ్రీ గోల్డుబర్గు ప్రసంగములో విజ్ఞప్తి చేశారు "సమస్త అమెరికా విధానాన్ని" రాయబారి గోల్డుబర్గు పర్యటనముపురస్కరం చేస్తున్నదన్నారు శ్రీ మెగ్లాస్టీ "అమెరికా విధానంలోని 14 అంశాలను ఒక్క మాటలో అవసరపడితే శాంతి సమాలోచనలు జరపటానికి అమెరికా సంసిద్ధతను కూడా శ్రీ గోల్డుబర్గు వివరించారు" అని శ్రీ మెగ్లాస్టీ చెప్పారు

అమెరికా ఈ సంవత్సరారంభంలో వియత్నాం శాంతికి 14 మూలాల పథకాన్ని ప్రకటించింది. అప్పట్లో రాయబారి గోల్డుబర్గు, వైస్ ప్రెసిడెంటు హంఫ్రీ రాయబారి హోదామీద ప్రభృతులు అనేక దేశాలకు వెళ్ళి వియత్నామ్‌లో శాంతిసమాలోచనలు పొసగేమార్గాలను గురించి చర్చలు జరిపివచ్చారు. రాయబారి గోల్డుబర్గు చెప్పినట్లు శాంతి సమాలోచనలు జరగటానికి ముందు పోరాటాన్ని నిలిపివేయటం అవసరమన్న మాట నిజం" అన్నారు శ్రీ మెగ్లాస్టీ.

విలేకరులు కదిగిన ప్రశ్నలకు జవాబు చెబుతూ శ్రీ మెగ్లాస్టీ "అమెరికా 1954 జనీవా ఒప్పందాలను బలపరుస్తున్నది ఉత్తర, దక్షిణ వియత్నామ్‌లను, కలిపివేసే ముందు రెండు భాగాలలో ఎన్నికలు జరపాలని ఆ ఒప్పందం చెబుతున్నది" అన్నారు.

"జనీవాలో తత్రత్రిపాదనలనుగాని మరేఇతరప్రతిపాదనలనుగాని చర్చించటానికి ఎప్పుడు కాబాలంటే అప్పుడు సమావేశం జరపటానికి అమెరికా సిద్ధంగా ఉన్నది" అని శ్రీ గోల్డుబర్గు తమ ప్రసంగంలో చెప్పారు. మాలాగానే అవకతవకలు కూడా వలసిన పద్ధతి చూపుతున్నట్లు తెలిసిన మరుక్షణంలో తమ ఉపాదాన రయద్ధాన్ని అంతమొందించటానికి మార్గం సుగమమవుతుంది" అని చెప్పారు శ్రీ గోల్డుబర్గు.

వియత్నామ్ పోరాటాన్ని అంతమొందించటానికి అమెరికా చేసిన ప్రతిపాదనలన్నిటినీ ఆయన రెండు అంశాలుగా స్పష్టీకరించి చెప్పారు. ఈచర్యలను అమెరికా ప్రజలలో హెచ్చుమంది బలపరుస్తున్నారని తమ నమ్మకమన్నారాయన.

"అన్ని రకాల పోరాటాన్ని ఉభయపక్షాలు విరమించాలి. బాంబులదాడులూ, ఉత్తరాది నుంచి దొంగరాటు ప్రవేశాలు నిలిచిపోవాలి. (విడ్‌నాగ్ జనే) హత్యాకాండ దమనీతి వగయిరా అన్నీ నిలిచిపోవాలి. ఉత్తర, దక్షిణ వియత్నామీయులు, అమెరికన్లు అందరూ అన్ని రకాల హింసాకాండనునిలిపివేయాలి."

"1954 1962 జెనీవా ఒప్పందాల మీద చేసినట్టు చేసినవారు తిరిగి సమావేశమై ఆ ఒప్పందాలను పునరుద్ధరించాలి. అగ్నేయాసియాలో శాంతి అని ఆధారం కావాలి వియత్నామ్, లావోస్‌లలో శాంతిని నెలకొల్పటానికి జెనీవా ఒప్పందాలు ఉద్దేశించబడినవి"

శాంతిని కోరటములో అమెరికా లక్ష్యం ఇది. "సమితి ప్రతాళికలో నిర్వచించినట్లు పరిష్కారం ఏదేశ భవిష్యత్తును నిర్ణయించుకునే హక్కు, ఆదేశానికి ఉండాలన్న హక్కు స్వయం నిర్ణయ హక్కు కలదని దక్షిణ వియత్నామ్‌కు కూడా ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు.

అయితే, ఇవన్నీ వారిలాగానికి తీరేలోగిరిపోతే సుస్థిర శాంతి ఏర్పడదు అన్నారాయన.

ఇంతవరకు విరమణ్నామ్ పక్షపాతులైన సమితి అందుబాటులో లేకుండా ఉన్నదని శ్రీ గోల్డుబర్గు అన్నారు.

"ఇటువంటి పరిస్థితిలో, ఆత్మరక్షణకు చివరి చర్యవంటిదగు సాయుధ దండయాత్రకు వ్యతిరేకంగా ఒంటరి లేదా "ఉమ్మడి రక్షణ" అనేది తప్పని పరి అవుతుంది సమితి ప్రతాళికలో గల విషయం స్పష్టంగా అంగీకరించబడింది. దక్షిణ వియత్నామ్‌లో మేము అనుసరించిందిసవ్యాయాన్నే" అన్నారాయన

"కాబట్టి కాపాడటానికి అమెరికా ఒక్కటే తగిన రక్షక కవచం వంటిదా అని నన్నడిగినట్టయితే "ఎలా కాదు" అని చెబుతాను, అట్లా కాదాలని మాకు లేదు ఈ బాధ్యతనుసమితి స్వీకరించటంకంటే సంతోషమైనదేమీ మరొకటి లేదు అయితే సమితి సభ్యులు ఇప్పుడు ఇందుకు సిద్ధంగా లేరని అంటే న్యాయపరాలన వ్యవస్థకు కట్టుబడినవారు తమ బాధ్యతను అలక్ష్యం చేయగలరనిగాని, తప్పించుకోగలరనిగాని అర్థం కాదు" అన్నారు శ్రీ గోల్డుబర్గు

"పర్వీ సెప్టెంబరు నెలలో దక్షిణ వియత్నామ్‌లో జరిగే ఎన్నికలకు పరిశీలకులను పంపవలసిందని దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం సమితికోరిన కోరికను అమెరికా గట్టిగా బలపరుస్తున్నదని గోల్డుబర్గు చెప్పారు. "ఆ ఎన్నికల ఫలితాలను అమెరికా ఆమోదిస్తుంది. జనీవా ఒప్పందాలలో కోరిన విధంగా పరిపాలనకోసం జరిగే ఎన్నికల ఫలితాలను కూడా అమెరికా ఆమోదిస్తుంది" అన్నారాయన.

....

భువనగిరి హామీలీల సమ్మె విరమణ
న్యాయశాఖతో రేటు హెచ్చింపునకు వర్తకుల అంగీకారం
(మా విలేఖరి)

భువనగిరి జూన్ 10

హామాలీలకు ఎక్కువ జీతాలయినవరకు సమ్మెచేస్తున్న హామాలీల కోరికను నర్తక సంఘం వారు పరిశీలించనందున 7 రోజులనుండి సమ్మెకొనసాగించారు సమ్మె దినదినము విస్తరించుట గమనించి స్థానిక అధికారులు జోక్యము కలగజేసుకొని ఉభయులను పిలిపించి న్యాయ సమ్మతంగా ఇరువర్గాలవారికి నచ్చజెప్పారు

హమాలీ సంఘ నాయకులు పి. హనుమంతరావు, డి. రత్నయ్య, డి. పాపయ్య, ఇండ్లయాదగిరి, దిడ్డికాడి గండయ్య, చింతల మల్లయ్య, పర్తక సంఘ ప్రతినిధులు శ్రీ రామలు, రాజయ్య, నుంచాల రాజయ్య, సిద్దుల సత్యనారాయణ, రంగవీరయ్య, జెట్టిరంగయ్య, రంగలక్ష్మి నరసయ్య, పాదటూరి రాజయ్య, ప్రభుత్వ అధికారులు పోలీసు డివైయస్.పి., సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబ్ ఇన్‌స్పెక్టర్, తహసిల్దార్, పంచాయతీ సమితి అధ్యక్షులు టి. లక్ష్మారెడ్డి, శాసనసభ్యుడు ఆరుట్ల రామకంఠారెడ్డి గారలు తర్పులలో పాల్గొని కార్మికులలోగల విషయాలు తెలుసుకొని నూటికి 25 శాతం ఇవ్వవలయునని ఉభయుల సమక్షములో తీర్మానించారు. ఈ తీర్మానాన్ని ఉభయులు అంగీకరించి సమ్మె విరమించుమన్నారు.

....

వైజ్ఞానిక శాస్త్రంలో విద్యార్థులకు స్కాలర్ షిప్పులు
88 గ్రుపు కాలికలతోసహా 353 మంది అభ్యర్థుల ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 10

విద్యార్థులలో వైజ్ఞానిక శాస్త్ర పరిజ్ఞానాన్ని గుర్తించేందుకుగాను దేశంలో వివిధ ప్రాంతాలలో 1966 జనవరిలో నిర్వహించిన పరీక్షల ఫలితాలనుబట్టి స్కాలర్ షిప్పులకు మిత్రం 88 గ్రుపు కాలికలతోసహా 353 మంది అభ్యర్థులు ఎన్నిక అయ్యారు శాస్త్ర విద్యా విభాగం, విద్యా విషయక పరిశోధన, శిక్షణ వ్యవహారాల జాతీయ మండలి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కలసి ఈ అభ్యర్థులను ఎన్నికచేయడం జరిగింది. దేశంలో వివిధ విశ్వవిద్యాలయాలలో పాఠపరిశ్రమ వైజ్ఞానికశాస్త్రాధ్యయనం నిమిత్తం ఈ స్కాలర్ షిప్పులు ఇవ్వడం జరుగుతున్నది

....

పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్‌పై గోష్ఠికి జూన్ 8 న శ్రీ సంజీవయ్యదే ప్రారంభోత్సవం
హైదరాబాద్, జూన్ 10

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య జూన్ 20న మధ్యాహ్నం 3.30 గంటలకు ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో "పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్"పై జరిగే గోష్ఠికి ప్రారంభోత్సవము చేస్తారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయము ఉపాధ్యక్షులు డా॥ డి. యస్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

వివిధ అంశాలపై ప్రముఖ ఆర్థిక వాణిజ్య శాస్త్రవేత్తలు ఉపన్యసించనున్నారు.

కరీంనగర్ వార్తలు
జిల్లా పరిషత్తు రెండవ స్థాయీ సంఘ సమావేశం

కరీంనగర్, జూన్ 10

కరీంనగర్ జిల్లా పరిషత్తు 2వ స్థాయి సంఘ సమావేశం, జిల్లా కలెక్టర్ శ్రీ సి. బి. రావు అధ్యక్షతన మొన్న జిల్లా పరిషత్తు కమిటీ హాలులో జరిగింది.

కరీంనగర్ జిల్లాలోని వివిధశాఖలు సాధించిన పురోగతిని ఈ సమావేశంలో సమీక్షించారు. వైద్య, ఆరోగ్య కార్యకలాపాలను ప్రస్తావిస్తూ శ్రీ సి. బి. రావు, వరంగల్, కరీంనగర్, మెదువలి ప్రాంతాలలో కుష్ఠు రోగులను పరీక్షించడానికి సర్వే జరుపుటకు యి ప్రయత్నాలు చేయవలసిందిగా జిల్లా మెడికల్ ఆఫీసర్‌కు విజ్ఞప్తి చేశారు

ఈ ప్రాంతంలో కుష్ఠు వ్యాధిని నిరోధించడానికి హైదరాబాద్‌లో ఒక డాక్టర్‌తో కుష్ఠు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

1966-67 సంవత్సరానికి కరీంనగర్ హాస్పిటల్‌కు 90 వేల రూపాయలు మంజూరు చేయబడినాయని, జనవరి నుండి ఏప్రిల్ వరకు 1025 సంతాన నిరోధక ఆపరేషన్‌లు చేయబడినాయని జిల్లా మెడికల్ ఆఫీసరు అన్నారు.

కరీంనగర్ జిల్లా పబ్లిక్ ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలలో 1 లక్ష 24 వేల మంది విద్యార్థులు చదువుకున్నారనీ, వారందరికీ వైద్య పరీక్ష చేయించాలనీ జిల్లాకలెక్టరు, మెడికల్ ఆఫీసర్‌ను కోరారు

జిల్లాపరిషత్తు హైస్కూలు భవనాలను 1,55,700 రూపాయలతో పైస్థాయికి అప్‌గ్రేడు చేయబడినవి నిర్మిస్తున్నారనీ వాటిలో 137100 రూపాయలతో ఆరు పైస్థాయి లేబొరేటరీలు నిర్మించబడ్డాయని జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలియచేశారు.

ఆదిలాబాదు జిల్లా తెలంగాణా ప్రాంతీయ కమిటీ పనులను పూర్తి చేయడానికి వీలుగా 5 లక్షల రూపాయలు మంజూరు చేయవలసిందిగా కోరడానికి యీ స్థాయీ సంఘము నిర్ణయించింది. జిల్లాలో ఉన్న పాఠశాలల పునర్నిర్మాణానికి 18609 రూపాయలు మంజూరు చేయడానికి నిర్ణయించింది.

గంగారంలో కుటుంబ నియంత్రణ శిబిరం

గంగారం (కాలూరు సుల్తాన్‌బాదు) గ్రామములో మే 24, 25 తేదీలలో కుటుంబ నియంత్రణశిబిరం ఏర్పాటు చేయబడినది. స్థానిక ఎమ్ ఎల్ ఏ. శ్రీ శంకర్ మల్లారెడ్డిగారి సహకారంతో రెండు రోజులలో 60 మంది సంతాన నిరోధక ఆపరేషన్‌లు చేయించుకున్నారు.

(పాగర్ న్యూస్)

....

హుజూరాబాదు రాజకీయ బాధితుల సత్యాగ్రహం కొనసాగింపు
హైదరాబాదు, జూన్ 10

హుజూరాబాదులోని తహశీల్ కార్యాలయం ఎదుట తమకు రావలసిన పట్టా భూములకోసం జూన్ 1 నుండి సత్యాగ్రహం చేస్తున్న ఇద్దరు రాజకీయ బాధితులు ఇంకా కొనసాగిస్తున్నారు.

తమకోసం శ్రీ దుర్వాసిగ్ అనే మరొక రాజకీయ బాధితుడు స్వగృహంలో నిన్నటినుండిఆమరణ నిరశనదీక్ష ప్రారంభించారు.

....

భవన నిర్మాణానికి యూ.జి.సి. ఇచ్చే గ్రాంట్లు
న్యూఢిల్లీ, జూన్ 10

విద్యాసంస్థలకు భవన నిర్మాణము నిమిత్తం విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం గ్రాంట్లు ఇచ్చిన సందర్భములో ఆకార్యకలాపాల నిర్వహణకు గ్రాంట్ల సంఘం వద్ద ఆమోదం పొందిన "పాఠశాస్త్రజ్ఞుల" జాబితా ఉన్నదనీ ఆ జాబితాలోనుండి నే అందుకువిధి యోగించుకోవాలనీ ఎవరో కొందరు స్వార్థపరులు ఒక అపోహనుకలిగించారని అట్టి విద్యాసంస్థలు లోగడ పలికే అర్హులయిన వి ఇంజనీరునైనా తేలేకపోతే శాస్త్రజ్ఞుడైనా నియోగించుకోవచ్చనీ గ్రాంట్ల సంఘం పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

పాకిస్తానీయుల సంక్షేమ ఆయుధాలు
కరాచీ, జూన్ 10

భారత దేశానికి మాచిచిన మరణాల ప్రకారమే, పాకిస్తానుకూడా ఆయుధాలు సప్లయి చేయాలని పోప్ యుయాయన్ నిర్ణయించినట్లు డాన్ పత్రిక వ్రాసింది.

ఈ పత్రిక అధ్యక్షులు అయూబ్ ఖాన్‌కు అతి సన్నిహితముగా ఉంటుంది- పాకిస్తాన్ ఆర్మీలో సోవియట్ వద్ద ఆయుధాలు కొనగోలు చేయాలనే నిలువునదరకూడా అవకాశ ప్రాపించింది.

ఆసియా కమ్యూనిస్టు దేశాలతో అవగాహన
అమెరికా చేస్తున్న ప్రయత్నాలు
న్యూయార్క్, జూన్ 10

ప్రెసిడెంటు జాన్సన్ ప్రభుత్వం ఆసియాలో కమ్యూనిస్టు దేశాలతో అనుబంధాలు ఏర్పాటు చేసుకొనడానికి తన ప్రయత్నాలు కొనసాగిస్తుంటుందని వైస్ ప్రెసిడెంట్ హంఫ్రీ మొన్న చెప్పారు.

ఆసియా కమ్యూనిస్టుదేశాల ఒంటెత్తు పోకడల వలన ఈ దేశాలకు అమెరికాకు మధ్యగల అడ్డుగోడలను తొలగించే ప్రయత్నాలను ఈ కమ్యూనిస్టు దేశాలువిరాకరిస్తూవస్తున్నప్పటికీ అమెరికా తన ప్రయత్నాలను సాగిస్తూనే ఉంటుందన్నారాయన వెస్టుపాయింట్ మిలిటరీ అకాడమీ స్నాతకోత్సవానికి తయారు చేసుకొన్న ప్రసంగంలో శ్రీ హంఫ్రీ ఈసంగతులు చెప్పారు.

ఐరోపా కమ్యూనిస్టు దేశాల విషయంలో చేస్తూవచ్చినట్లే ఆసియా కమ్యూనిస్టు దేశాల విషయంలో ముఖ్యంగా కమ్యూనిస్టుచైనా విషయంలో అనుబంధాలు ఏర్పరచుకొనడానికి, రాకపోకలు ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుకొనడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని ఈ ప్రయత్నాన్ని ఇకముందు కూడా కొనసాగిస్తుంది" అన్నారు

ఆసియా కమ్యూనిస్టుదేశాల ఒంటెత్తు విధానాలకు చారణాలు ఏవైనప్పటికీ అవాస్తవికతకూ, భ్రమలకూ తప్పుఅంచనాలకు అది దారితీస్తుందని ఆయన అన్నారు.

ఇప్పటికీ ఈ కమ్యూనిస్టు అధినాయకులు అమెరికా ప్రయత్నాలను విరసించి, విరాకరించవచ్చు" నన్నారు శ్రీ హంఫ్రీ.

"అయినప్పటికీ వాటితో ఉత్తర ప్రత్యుత్తరాలు ఒకప్పరంలాభిప్రాయాలు తెలుపుకొనడానికిమనప్రయత్నాలు కొనసాగిస్తాము. ఐరోపా కమ్యూనిస్టు దేశాలకు మనస్సు మార్చుకొన్నట్లే ఆసియా కమ్యూనిస్టు దేశాలకులు కూడా ధోరణిని మార్చుకునేవరకు ఈ ప్రయత్నం సాగుతుంది" అని శ్రీ హంఫ్రీ వాగ్దానం చేశారు

"ఈ పరమాణుయుగంలో అజ్ఞానం అపోహల వలన సంభవించగల ప్రమాదాల అవకాశాలను తగ్గించడానికి ప్రయత్నించడంలో పాత నిబంధనలు కాక విశేషమూ, సహేతుక దృక్పథమూ మార్గదర్శకముగా ఉంటవి" అన్నారు ప్రెసిడెంట్.

ఇలాంటి ఉన్నత మానవీయ ప్రపంచ సమస్యలు పరిష్కారం కావాలంటే అని అన్నారాయన.

"మానవులకు ఈ నాడు ఉన్నంత (యుద్ధ) భయం మరెప్పుడూలేదు. తమ అవసర సమస్యలను తీరలేం మాత్రమే పరిష్కరించకలదన్న గుర్తింపు ఈనాడు ఉన్నంత హెచ్చుగా ముందెన్నడూ లేదు ప్రగాఢమయిన వారి కోరికలు ఈ విధంగా వలన తీరకలవని కూడా మానవులు గుర్తించారు" అన్నారాయన

ఆసియాలో అమెరికా లక్ష్యాలను గురించి చెబుతూ శ్రీ హంఫ్రీ ఒక్క ఫలితం వలన ఇది కాగా పెరబేరగల నన్నారు.

అదేమిటంటే, "జాతీయ స్వాతంత్ర్యమూ, దేశ ప్రజల సంక్షేమమూ, ప్రపంచ శాంతి లక్ష్యంగాగల దేశాల అవతరణ".

ఈ లక్ష్యాలను సాధించగలమన్న విశ్వాసం తనకున్నదని చెబుతూ వియత్నామ్ అందుకు ప్రయోగ కేంద్రము వంటిదని అన్నారు.

"దక్షిణ వియత్నామ్‌లో ఆత్మరక్షణకు జరిపే పోరాటాన్ని, శాతివృద్ధికి సాగించే పోరాటాన్ని ముందెన్నడూ జరగని విధంగా మేళవించడం జరిగింది" అన్నారాయన

"అక్కడ గమనక విజయం సాధించగలిగితే దక్షిణ వియత్నామ్ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టగలిగితే ఆసియా అంతటా అన్ని దేశాలలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాల మనుగడకు మంచి అవకాశాలు ఉండగలవు

ఇదిమనకు తెలుసు అందుకేఈవాడు ఒక చిన్న దేశానికి ఆసియాలో అంతటి ప్రాముఖ్యం" అన్నారాయన.

చంద్రగోళం మీద మూడు మైళ్ల పర్వతశ్రేణి
సర్వేయర్ తెలిపిన సమాచారం

కాలిఫోర్నియా, జూన్ 10

అమెరికన్ "సర్వేయరు" వ్యోమనౌక సోమవారంవాడు చంద్రుడి ఉపరితలం ఫోటోలు తీస్తున్న సందర్భంలో అక్కడినుండి భూమి ఫోటో తీసే అవకాశం నూలువానిలో తప్పిపోయింది.

"సర్వేయర్" కెమెరా ముందు తిరిగించిన అద్దంలో భూమిని పంపించడంవల్ల ఫోటోతీయటం కుదరలేదు

చంద్రతలంలో ఒకచోటముక్కలు పీటమీద నిలిచివున్న సర్వేయర్ నౌక మళ్ళా 887 మంచిఫోటోలు చంద్రగోళంవి తీసినవిందని పేసడీనాలో జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీ అధికారులు చెప్పారు సర్వేయరు చంద్రగోళంమీద దిగిన తరువాత అయిదు రోజుల్లో 2 92 ఫోటోలుతీసి పంపింది.

సర్వేయర్ చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని దీనినిబట్టి చూడగా, మొదట అనుకున్న 15 రోజులకంటే ఎక్కువ కాలం అది పనిచేయవచ్చుననిపిస్తున్నదని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఇంత వరకుభూతలంనుంచిపంపిన 6,000 సంకేతాదేశాలను సర్వేయర్ అందుకుని చెప్పినట్లుచేసింది జూన్ 1నుంచి సర్వేయర్ చంద్రగోళంమీద "సీ ఆఫ్ ట్రాంక్విలిటీ" అనే మైదాన ప్రదేశములో విడిదిచేసి ఉన్నది

ఆదివారంవాడు సర్వేయర్‌పంపిన ఫోటోలనుబట్టి ఈ చంద్రమైదానంలో 600 అడుగుల ఎత్తుపర్వతం ఒకటి ఉన్నదని తేలింది. ఈసర్వతశ్రేణి దాదాపు 8 మైళ్ళపొడవు ఉన్నదనీ, సర్వేయర్ ఉన్నచోటికి 8 మైళ్ళ దూరంలో ఉన్నదనీ తేలుతున్నది. చంద్రగోళం మీద సర్వేయర్ ఉనికి ఖచ్చితంగా తెలుసుకొనటానికిగాను దాదాపు ఆదివారం నాడు నిరియస్ తారను ఫోటో తీయించారు

దీనినిబట్టి సర్వేయరు ఉన్నచోటు, సమతలమైదానమో, పీటభాగాలు ప్రదేశమో తెలుసుకున్నట్లయితే శాస్త్రజ్ఞులు పరిశీలనకుబట్టి అనేకట్టి మైదాన ప్రదేశము తేలింది. సర్వేయర్ తనముక్కులు పీటమీద కూరుగా

మున్సిపల్ సంచాత కోర్టుచే హోటల్ యజమానులకు జుర్మానా

హైదరాబాదు, జూన్ 10

హైదరాబాద్ మున్సిపల్ సంచార కోర్టు న్యాయమూర్తి (శ్రీ) వెంకటేశ్వరరావు నిన్న బాంబ్లిహబీబ్‌నగర్ హోటల్‌లో ఆరోగ్య తనిఖీ అధికారి అపరిశుద్ధం చేరంపయి 9 మందిహోటల్ యజమానులకు రు. 90 నుండి 300 వరకు జుర్మానా విధించారు.

ఇద్దరికి లైసెన్స్ తీసుకుంటా వ్యాపారము చేసినందుకు కూడా జుర్మానా విధించారు.

ఈ జుర్మానాల ద్వారా మొత్తము రు. 1,275 వసూలు చేశారు.

ప్రకటన

నిజాం సాగర్ కంటోన్మెంట్ బోర్డు ప్లిట్ యొక్క పాతవి 4 మారిస్ కమర్షియల్ లారీల కొనుటకై టెండర్లు దిగువ సంతకం చేసిన వారికి 21-6-66 మధ్యాహ్నం 12-0 గం. అందజేయవలెను. టెండర్లు సీలుకవరులో వుంచి పైన "పాత మారిస్ కమర్షియల్ లారీల కొనుటకై టెండర్లు" అని వేర్కొనవలెను. ధరావతు పైకం మొదలగు వాటి వివరములు: ఆఫీసు పని వేళలలో ఉ॥ 9.30 నుండి సా॥ 4-00 వరకు పొందవచ్చును టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 12-0, 1-0 గం॥ మధ్యన తెరువబడును.

సం) ఎస్. ఎస్. అప్లుబాలియా
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
నిజాం సాగర్ కంటోన్మెంట్

నిజాం సాగర్
4-6-66

అంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

ప్రకటన

